విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    శుక్రవారం 19 జులై 2024    పేజీలు : 4 వేల : రూ.2


## నా జీవితంలో మరుపు రాని రోజు...



**-సీఎం రేవంత్ రెడ్డి..**

**మన వార్త** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.లక్షలోపు తీసుకున్న పంట రుణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నా జీవితంలో ఇది మరపురాని రోజని రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చి చూపించామని అన్నారు. అలాగే త్వరలోనే వరంగల్‌లో రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఢిల్లీ వెళ్లి రాహుల్‌ని కలుసి వరంగల్ సభకు రాహుల్‌ని ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ చేయలేనిది తాము చేశామని.. రుణమాఫీపై కావాలనే కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారని..ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రుణమాఫీ చేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## జూరాల వైపు కృష్ణమ్మ పరుగులు



**మన వార్త** నారాయణపూర్ నుంచి 62,955 క్యూసెక్కుల విడుదల.శ్రీశైలం 3,585, సాగర్‌కు 21,481 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో. కృష్ణా బేసిన్‌లో ఎగువన కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలోని కీలక ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు నిండు కుండలా మారాయి.ఆల్మట్టి గేట్లను మంగళవారమే తెరవగా.. బుధవారం నారాయణ పూర్ గేట్లను తెరిచారు. ఆ ప్రాజెక్టు నుంచి సాయంత్రం 62,955 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. దీంతో తెలంగాణలోని జూరాల వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతోంది.జూరాలకు గురువారం సాయంత్రం వరకు వరద చేరే అవకాశముందని ఆ ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జూరాలకు 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. 7,500 క్యూసెక్కులు దిగువకు విడిచి జల విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. ప్రధాన ప్రాజెక్టు ఆల్మట్టికి 92,736 క్యూసెక్కుల వరద కొనసాగుతోంది.పూర్తి సామర్థ్యం 129 టీఎంసీలకు ఇప్పటికే నిల్వ 100 టీఎంసీలు దాటింది. దీంతో దిగువకు 65 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం పూర్తి సామర్థ్యం 37 టీఎంసీలకు.. నిల్వ ఇప్పటికే 30 టీఎంసీలకు చేరింది.

## రుణమాఫీలో హుస్నాబాద్ రెండో స్థానం

**-హర్షం వ్యక్తం చేసిన రైతులు...**
**-ఇది కాంగ్రెస్ ప్రభుత్వ విజయం...**
**-మంత్రి పొన్నం ప్రభాకర్..**



**హుస్నాబాద్, జులై 18( మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీలో హుస్నాబాద్ నియోజకవర్గం రెండో స్థానంలో రాష్ట్రస్థాయిలో నిలిచిందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పత్రిక ప్రకటనలో అన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ విజయమని రైతులు ఎంతో ఆనందచారతో రాష్ట్రంలో ఉన్నారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన లక్ష రూపాయల రుణమాఫీ లో హుస్నాబాద్ కి ద్వితీయ స్థానందక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని,ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ ని అమలు చేసిందని ఈరోజు లక్ష రూపాయల లోపు ఉన్న వారికి రుణమాఫీ చేసిన దానిలో రాష్ట్రంలోనే హుస్నాబాద్ ద్వితీయ స్థానంలో నిలిచిందని లక్ష రూపాయలు రుణమాఫీ అమలు అయినా వాటిలో హుస్నాబాద్ నియోజకవర్గంలో 18907 ఖాతాలల్లో 18101 కుటుంబాలకు 106 కోట్ల 74 లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. రుణమాఫీతో పండగ జరుపుకుంటున్న రైతులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## పూరీ జగన్నాథ స్వామి ఆలయంలో
# శుభ సూచకంగా భక్తుల ఆనందం




**మన వార్త** పూరీ జగన్నాథ స్వామి ఆలయంలోని రత్న భాండాగారంలో ఉన్న లోపల గది తాళాలను తెరిచారు. ఆ రహస్య గదిలో ఉన్న విలువైన ఆభరణాలను, సంపదను టెంపరరీ స్ట్రాంగ్ రూంకు తరలించే పని మొదలైంది.రత్న భాండాగారం లోపల గది తాళం తెరిచిన సమయంలోనే వర్షం పడటంతో భక్తులు శుభ సూచకంగా భావించారు. ఇవాళ సాయంత్రానికి లోపల గదిలో ఉన్న విలువైన ఆభరణాలను తరలించడం పూర్తవుతుందని పూరీ గజపతి మహారాజ దివ్యసింగ్ దేవ్ తెలిపారు. రత్న భాండాగారంలోని విలువైన సంపదను తాత్కాలికంగా భద్రపరిచే స్ట్రాంగ్ రూంకు హై సెక్యూరిటీ కల్పించినట్లు చెప్పారు. రత్న భాండాగారంలో సొరంగాలు, రహస్య మార్గాలు ఉన్నాయా అని పూరీ గజపతి మహారాజాను అడగ్గా.. ఏఎస్ఐ పరిశీలన అనంతరం పూర్తి స్థాయి స్పష్టత వస్తుందని, క్షుణ్ణంగా పరిశీలించేందుకు లేజర్ స్కానింగ్ కూడా వినియోగించబోతున్నారని తెలిపారు.11 మందితో కూడిన బృందం రత్న భాండాగార సంపదను తరలించే పనిలో తలమునకలై ఉంది. రత్న భాండాగారం సంపద తరలించే ప్రక్రియ మొదలుకావడంతో భక్తులను ఉదయం 8 గంటల నుంచి అనుమతించలేదు. సింగద్వార తప్ప మిగిలిన మూడు గేట్లను మూసివేశారు. పూరీ జగన్నాథ స్వామి ఆలయంలోని రత్న భాండాగార సంపద లెక్క గట్టే ప్రక్రియను 30 నుంచి 40 రోజుల్లో పూర్తి చేస్తామని ఒడిశా న్యాయ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ తెలిపారు. 1978లో ఈ భాండాగార సంపదను గణించడానికి 70 రోజులు పట్టినట్లు సమాచారం.రత్న భాండాగార మొత్తం సంపదను టెంపరరీ స్ట్రాంగ్ రూంకు తరలించాక ఏఎస్ఐ రిపేర్ వర్క్ మొదలవుతుంది. ఇదిలా ఉండగా రత్న భాండాగారం లోపల గదిలో పాములు ఉండొచ్చనే కారణంగా స్నేక్ హెల్ప్ లైన్ టీంను సిద్ధం చేశారు. గత ఆదివారం రత్న భాండాగారాన్ని తెరిచినప్పుడు పాములు ఏం కనిపించలేదు. ఎందుకైనా మంచిదని స్నేక్ క్యాచర్స్?ను కూడా శ్రీ జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ పిలిపించింది.

## రైతుల సంక్షేమమే రేవంత్ రెడ్డి లక్ష్యం

**- రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుంది...**
**- ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి...**
**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 19, (మన వార్త)**




రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం సాధ్యమని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్లో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భాణసంచా పేల్చారు.2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీఆర్ రూ.28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారని గుర్తు చేశారు. ఆగస్టు15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆగస్టు లో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను సీఎం రేవంత్ రెడ్డి మభ్యపెట్టలేదన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌఫిక్,ఆగి రెడ్డి,చెన్ రెడ్డి, రఘపతి రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, గిరిబాబు, జలీల్,ఆగం రెడ్డి ,డివిజన్ అద్యక్షులు,బాకారం లక్ష్మణ్, రఫీక్,విజయ్,రాజేష్ ముదిరాజ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, లూకాస్,బొక్క సురేష్,ఈగ అంజి , దేవి రెడ్డి,నామ్ రాజ్ రెడ్డి,మంచాల రఘు,భాస్కర్ రెడ్డి,వల్లపు శ్రీకాంత్ యాదవ్,నల్లవెలి మహేష్ ముదిరాజ్,సందీప్,అలీమ్,మంద మురళి,సుంకు శేఖర్ రెడ్డి,బజార్ నవీన్ గౌడ్,తోకటి రాజ్,బాకారం అరుణ్, మహిళా కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సి సెల్, బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పిల్లల పౌడర్‌తో క్యాన్సర్..



### హెచ్చరించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ

మన వార్త వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ క్యాన్సర్ ఏజెన్సీ టాల్కమ్ క్యాన్సర్ కు దారితీస్తుందని హెచ్చరించింది. అయితే లిమిటెడ్ ఎవిడెన్స్ తో ఈ నిర్ణయానికి వచ్చిన నంస్థ...ఎలుకల్లో ఇలా జరుగుతుందని, మనుషుల్లోనూ జరగవచ్చని అభిప్రాయపడింది. అయితే పూర్తి ఆధారాలు మాత్రం ఇంకా సేకరించాల్సిన అవసరం ఉందని చెప్పింది.కాగా ప్రపంచవ్యాప్తంగా చాలా చోట్ల దొరికే ఈ ఖనిజం.. బేబీ పౌడర్, సౌందర్య సాధనాల తయారీలో వినియోగిస్తారు. వీటికి ఎక్స్ పోజ్ అయిన స్త్రీలకు ముఖ్యంగా జననేంద్రియాలపై పౌడర్ వాడే వారిలో అండాశయ క్యాన్సర్ ప్రమాదం ఉందని హెచ్చరించింది. సాధారణంగా టాల్కమ్ మైనింగ్, వాటితో ప్రొడక్ట్స్ తయారు చేస్తున్న క్రమంలో ఎక్కువ మొత్తంలో బహిర్గతం కావాల్సి వస్తుంది. కాబట్టి వీరిలోనూ అండాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని తెలిపింది.అయితే ఏజెన్సీ ప్రకటనను వ్యతిరేకిస్తున్నారు UK ఓపెన్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు. ఈ వివరణ జనాలను తప్పుదారి పట్టిస్తుందని అభిప్రాయపడ్డారు. నిజంగా ఈ పదార్థం ఏ పరిస్థితుల్లో క్యాన్సర్ కారకంగా మారుతుందనే అంశంపై వివరణ ఇవ్వాలని కోరారు. టాల్క్ వాడకం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే స్మోకింగ్ గన్ కాదని ఇప్పటికే పలు అధ్యయనాలు చెప్పాయన్నారు.

# మొహర్రం వేడుకలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 18 మనవార్త ప్రతినిధి**
కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్నిమాట్లాడుతూ. ముస్లిం సోదర సోదరీమణులకు మొహర్రం శుభాకాంక్షలు తెలియజేస్తూ. హిందువులు, ముస్లిం సోదరులు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది. నాటి కాలంలో ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం సాగుతుంది. త్యాగాలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా హిందూ, ముస్లిం సోదరులు తరతరాలుగా మొహర్రంను నిర్వహిస్తున్నారు. "పీర్ల పండుగ" పేరుతో తెలంగాణలో హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలుస్తుంది. హిందువులు హసన్, హుస్సేన్ లను ఆశన్న, ఊశన్నలనే పేర్లతో పీరీలను ఎత్తుకొని పాటలు పాడుకుంటూ, నాటి వారి త్యాగాలను పేరుపేరునా కీర్తిస్తూ, త్యాగానికి చిహ్నంగా నిప్పుల గుండాలపై నడుస్తారు. గంగా జమున తెహజీబ్ కు ప్రతీకగా నిలిచి, దేశానికే ఆదర్శంగా లౌకికవాద స్ఫూర్తిని మొహర్రం నిలుపుతుందన్నారు. ఇట్టి కార్యక్రమములు రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని మున్సిపల్ చైర్మన్ సీతామాలక్ష్మి 23వ వార్డ్ కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి ముస్లిం పెద్దలు వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## రైతు సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..




**వేములవాడ, జూలై 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా రైతు సంబరాల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ, డప్పు డోలు వాయిస్తూ రైతు వేదిక వద్దకు వెళ్లారు.

## రాజన్నను దర్శించుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేని..



**వేములవాడ, జూలై 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జాతీయా ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేని ఆలయ అర్చకులు స్వస్తి వేద మంత్రాలతో ఆహ్వానించారు,స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు స్వామి వారి కళ్యాణమండపం లో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి కమిషన్ సభ్యులకు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. తన వెంట స్థానిక ఆర్డీఓ రాజేశ్వర్, తాసిల్దార్ మహేష్, టౌన్ సిఐ వీర ప్రసాద్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, పర్యవేక్షకులు నటరాజు ,ఈఓ సిసి ఎడ్ల శివ ఉన్నారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో ఆదివారం రోజున గురు పౌర్ణమి వేడుకలు



**బోయిన్పల్లి మండలం జూలై 18 ( మన వార్తా ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో ఆదివారం రోజున గురు పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామని. గురూజీ డాక్టర్ శ్రీ శ్రీశ్రీ దేవదాస్ స్వామి తెలిపారు. ఆదివారం రోజున ఉదయం నుండి సాయిబాబా కు పంచామృత అభిషేకాలు జరుగుతాయని మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి బాబా తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులి లక్ష్మీపతి గౌడ్, కమలాకరరెడ్డి, రామకృష్ణ గౌడ్, బొడ్డు రాములు, పూస శంకర్, కర్ణాకర్, గణేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, దెబ్బేటి ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఫీజ్ రీయింబర్స్ మెంట్ విడుదలకు చొరువ చూపాలి..



**కరీంనగర్, జూలై 18( మన వార్త ప్రతినిధి):** రాష్ట్రం లో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజ్ రీయింబర్స్ మెంట్ నిధుల విడుదలకు చొరవ చూపాలని మంత్రి శ్రీధర్ బాబు ను మిస్టర్ క్వార్టర్స్ లో బీ సి సంక్షేమ సంఘం నాయకులు కలసి వినతి పత్రం సమర్పించారు.ఇటీవల జరిగిన ఇంజనీరింగ్ కళాశాలల సమావేశం లో పూర్తి స్థాయి బకాయిలు విడుదల చేస్తామని దానికి సంబంధించిన బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబు కు అప్పగించిన నేపథ్యం లో మంత్రి ని కలసి నిధులు త్వరగా విడుదల చేసి పెద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరగా,దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధుల విడుదలకు చొరవ చూపిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు , రాచమల్ల రాజు , దొగ్గలి శ్రీధర్ లు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అరటి పండ్లు పంపిణీ చేసిన వికలాంగుడు



**వేములవాడ జులై 18 ( మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ గత 2016 నుండి అనేక రకాల సేవ కార్యక్రమలు చేస్తున్నాడు. ఈరోజు కూడా జోగులాంబ అమ్మవారి టెంపుల్ లో వృద్ధులకు వికలాంగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. తన తండ్రి దండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నప్పటికీ కూడా వికలాంగుడు ఓదెల నరేష్ కు తనలాంటి వికలాంగులకు సేవ చేయాలనే ఆలోచన వచ్చింది గత 2016 నుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు.2011 నుండి పోటీ పరీక్షలు రాసిన కానీ ఏనాడు విజయం దక్కలేదని కన్నీరు మున్నీరుతో దుఃఖం తో బాధపడుతున్నాడు. ఇప్పటికైనా ప్రభుత్వమైన అధికారులైన ఇలాంటి వికలాంగుడిని ప్రోత్సహించి గుర్తించాలని ఇలాంటి వికలాంగుడికి ఏదైనా చిన్నపాటి ఉద్యోగం ఇస్తే తన కుటుంబాన్ని పోషించుకుంటానంటున్నాడు. వికలాంగుడు ఓదెల నరేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వికలాంగులని గుర్తించి ఏదైనా చిన్నపాటి ఉద్యోగము కల్పిస్తే జీవితాంతం ప్రభుత్వానికి రుణపడి ఉంటానంటున్నాడు.

# సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ నజర్



**రాజన్న సిరిసిల్ల ,జూలై 18 (మనవార్త ప్రతినిధి కోత్వాల్ సాయి ప్రశాంత్)**
సోషల్ మీడియాలో వైరల్ కావడానికి నిషేధిత ఆయుధాలతో, వాహనాలపై ప్రమాదకర విన్యాసాలతో రీల్స్ ,వీడియోలు, ఫోటో ల పేరుతో చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లాలో సోషల్ మీడియా పై 24/7 పోలీస్ నజర్ ఉంటుందని సిరిసిల్ల డిఎస్పీ గారు ఒక గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూకొంత మంది యువకులు వైరల్ కావడానికి వివిధ సందర్భలలో సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలుగచేసేలా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ నిషేధిత ఆయుధాల చేత పట్టుకొని వీడియోలు,ఫోటోలు, రీల్స్ చేస్తూ సోషల్ మీడియాలో ( ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సప్, యూట్యూబ్) లలో పోస్ట్ చేసి చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారాని అలాంటి పోస్ట్ లు చేసే వారిపై జిల్లా పోలీస్ 24/7 నిఘా ఉంచి చర్యలు తీసుకోవడం జరుగుతుదన్నారు.సిరిసిల్ల పట్టణ పరిధిలో కొంత మంది యువకులు వైరల్ కావడానికి వాహనాలపై ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తూ వీడియోలు ఫోటిస్ తీసి సోషల్ మీడియాలో పోస్టులు చేయడం జరుగుతుందని అలాంటి వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం



**-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్..**

**వేములవాడ, జూలై 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):** సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోటు హూస్సెన్ అన్నారు. గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోటు హూస్సెన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ముందుగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. పంచాయతీరాజ్ శాఖ పై సమీక్షిస్తూ గిరిజనులు అధికంగా ఉన్న గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అవసరమైన ట్రైనింగులు, గ్రామీణ యోజన పథకం కింద చేపట్టాలని సూచించారు. గిరిజనులకు హక్కుగా రావాల్సిన పోడు పట్టా భూములు అర్హత మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.అనంతరం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్దన్ ,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**వేములవాడ, జూలై 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీ పై బ్యాంకర్లుతో సమీక్ష నిర్వహించి జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న 23 వేల 986 మంది రైతుల రుణాల సొమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.మొదటి దశలో జరుగుతున్న రుణమాఫీ లబ్ధిదారుల జాబితా, పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితాతో లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంకు వారీగా రీకన్సైల్ చేయాలని, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు పూర్తి స్థాయిలో బ్యాంకులు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకుల ద్వారా రైతులు చేసిన రుణాలను సైతం ప్రభుత్వం మాఫీ చేస్తుందని, ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ సొమ్ము వినియోగం పై, ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్ వివరాలు ప్రతిరోజు రిపోర్టును అధికారులు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ తరపున సీనియర్ అధికారిని జిల్లాలో రుణమాఫీ గురించి వివరాలు అధికారిగా కేటాయించి ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము సాఫీగా రైతులకు చేరేలా చూడాలని, ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సంబంధిత వచ్చే ఫిర్యాదులను 30 రోజులలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం.మల్లికార్జున్, డి.ఏ.ఓ. భాస్కర్, యు.బి.ఐ,ఏ.జి.ఎం.సురేష్, ఎస్.బి.ఐ, చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, కే.డి.సి.సి,డి.జి.ఎం. రోహిణి, టీ.జి.ఎం.అర్.ఓ, రవి, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు నిరసన..



**జమ్మికుంట, జూలై 18( మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు నిరసన చేపట్టారు.జమ్మికుంట పట్టణంలోని సర్వేనెంబర్ 629 లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వెంటనే రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సర్వేనెంబర్ 629 లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వెంటనే రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. నిలువ నీడలేని నిరుపేద ప్రజలు ఎంతోమంది ఉన్నారని అన్నారు.కనీసం 60 గజాల నివేషా స్థలం కోసం అధికారుల చుట్టూ మోకాలుచిప్పలు అరిగేలా తిరుగుతూ దరఖాస్తు పెట్టుకున్నా కనికరం చూపించదంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు .ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.దీనిపైన స్వయంగా కలెక్టర్ చొరవ తీసుకొని కబ్జాదారుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు రేణికుంట్ల సాగర్ మాదిగ ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయకులు మారపెల్లి శ్రీనివాస్, ఎం ఎస్పీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్,తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నుండి కాపాడాలని కమీషనర్ కు వినతి



**జహీరాబాద్, జులై18 (మన వార్త ప్రతినిధి):** కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలని జహీరాబాద్ పురపాలక సంఘం కమీషనరుకు సీపీఎం నాయకులు వినతి పత్రం అందించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, తక్షణమే ఈ సమస్య నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ కమీషనరును కోరారు. కుక్కల భయంతో పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ప్రజలు తిరగడానికి ఇబ్బందిగా ఉందని, తక్షణమే స్వైర విహారం చేస్తున్న కుక్కలను నివారించి సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన కమిషనర్ వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్ సంధ్య ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేష్, తిరుపతి, ముజాహిద్ రాజేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శివ శ్రీ స్వర్గీయ మఠం కళ్యాణయ్య స్వామి 5వ వర్ధంతి



**సదాశివపేట జూలై 18 ( మన వార్త )** సదాశివపేట వాస్తవ్యులైన శివశ్రీ స్వర్గీయ మఠం కళ్యాణయ్య స్వామి 5వ వర్ధంతిసందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి కాశి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహా స్వాములు పూజలో పాల్గొన్నారు, జగద్గురు మాట్లాడుతూ మఠం కళ్యాణయ్య స్వామి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు శ్రీ మఠం చంద్రశేఖర్ మఠం వైద్యనాథ్, మఠం శివకుమార్, మటం శశాంక్ సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి జయప్రకాష్, అల్ పూరి విశ్వనాథం భక్తులు తదితరులు పాల్గొన్నారు


# కూతురు పుట్టినరోజు సందర్భంగా

## విద్యార్థులకు సాయం అందజేసిన సింగరేణి ఉద్యోగి భూక్య రాంబాబు




**భద్రాద్రి కొత్తగూడెం ,జూలై 18 (మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం మండల పరిధిలోని చిట్టి రామవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిట్టి రామవరం తండా వాసి అయిన సింగరేణి బెల్లంపల్లి ఉద్యోగి భూక్య రాంబాబు అశ్వని భాయ్ దంపతుల కూతురు పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం అందజేస్తూ తమ కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో విద్యార్థులకు బ్యాగులు ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అలాగే అంగన్వాడి పిల్లలకు సహాయం చేయమని అడగానే లితన కూతురు పుట్టిన రోజు సందర్భంగా సుమారుగా పదివేల రూపాయలతో విద్యార్థిని విద్యార్థులకు కావలసిన బ్యాగులు, పెన్నులు, పెన్సిల్లు, పలకాలు, రబ్బర్లు, చాక్ మార్క్, కం బాక్స్ సామాగ్రిని సహాయం చేసినందుకు పాఠశాల మరియు గ్రామం తరపున సింగరేణి ఉద్యోగి అయిన భూక్య రాంబాబు అశ్విని భాయ్ దంపతుల కూతురు పుట్టినరోజు జరుపుకుంటున్న భూక్య లక్ష్మీ శ్రీ బాయ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తో పాటు ప్రత్యేకమైన అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల టీచర్స్ ఉష, సుందరి, అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, తులసి బాయ్, ఆర్ పి కావేరి, 2ఇంక్లైన్ మాజీ సర్పంచ్ నగేష్, బానోతు చందర్, భూక్య హాసిలి, గ్రామ పెద్దలు అమ్ములు, రంగమ్మ, కిష్ట ,జోదియా, మూడు రమేష్, బాబు సింగ్, లక్ష్మణ్, రాంప్రసాద్, పద్మ ,ఈశ్వరి, మంగమ్మ, పిల్లలు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ పరిధి లోని ఎంపీడీవో ఆఫీస్ పక్కన నిర్మిస్తున్న పార్క్ ..



**–కమిషనర్ తో కలిసి పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి**

**వేములవాడ, జూలై 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ఎంపీడీవో ఆఫీస్ పక్కన గల నిర్మిస్తున్న పార్కును సందర్శించిన క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ వీటిడిఏ నిధులు 2 కోట్ల రూపాయలు వెచ్చించి మున్సిపల్ పర్యవేక్షణలో నిర్మిస్తున్న ఎంపీడీవో ఆఫీస్ పక్కన గల పార్కు పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని ప్రజలకు పిల్లలకు, వాకర్స్ కు ఆహ్లాదకరంగా ఉండేందుకు గతంలో మూల వాగు పక్కన పార్కును నిర్మించుకోవడం జరిగిందని ప్రజలకు మరింత దగ్గరగా అందుబాటులో ఉండే విధంగా పట్టణం నడి ఒడ్డున ఎంపీడీవో ఆఫీస్ పక్కన పార్కును ఏర్పాటు చేయాలని మా పాలకవర్గం తరపున గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి విన్నవించడం జరిగిందని అధికారులతో మాట్లాడి స్థలం మరియు నిధులు శాంక్షన్ ఇవ్వడంతో పట్టణం లోని ఎంపీడీవో ఆఫీస్ పక్కన ప్రజలకు పిల్లలకు వాకర్స్ కు అందుబాటులో ఉండేవిధంగా ఈ పార్కు ను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు, అతి త్వరలోనే మిగతా పనులు పూర్తయిన తరువాత శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ప్రజాప్రతినిధులు అధికారుల చేతుల మీదుగా పార్కు ను ప్రారంభం చేసుకొని అందుబాటు లోకి రానున్నదని అన్నారు.

## ప్రజా సమస్యలు సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలి



**రాజన్న సిరిసిల్ల , జూలై 18 (మన వార్త ప్రతినిధి కొత్వాల్ సాయి ప్రశాంత్)**సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హూస్సెన్ అన్నారు. గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హూస్సెన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ముందుగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ పై సమీక్షిస్తూ గిరిజనులు అధికంగా ఉన్న గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అవసరమైన ట్రైనింగులు, గ్రామీణ యోజన పథకం కింద చేపట్టాలని సూచించారు. గిరిజనులకు హక్కుగా రావాల్సిన పోడు పట్టా భూములు అర్హత మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అనంతరం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్దన్ ,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రుణమాఫీ తో రైతుల ముఖంలో సంతోషం..

- రుణమాఫీ రాష్ట్ర,దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం...
- ఆదర్శ రైతుతో ప్రణవ్ బైక్ ర్యాలీ ద్వారా రైతు వేదికకు చేరిక...
- పంద్రాగస్టు వరకు 2 లక్షల పూర్తి రుణమాఫీ చేసి తీరుతాం...
- వొడితల ప్రణవ్...



**జమ్మికుంట, జూలై 18( మన వార్త ప్రతినిధి):**వ్యవసాయం దండుగా అన్న నానుడు నుంచి వ్యవసాయం,వ్యవసాయం చేసే రైతు బాగుపడాలని ఆలోచించే ఒకే ఒక్క పార్టీ కాంగ్రెస్ అని,రైతుల కళ్ళల్లో ఆనందమే తమ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.రైతులకు రుణమాఫీ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అనే ఆదర్శ రైతుని స్వయంగా ప్రణవ్ బైక్ పై వెంటబెట్టుకుని రైతులతో భారీ బైక్ ర్యాలీగా రైతు వేదికకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించే టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. లక్ష లోపు ఉన్న రైతుల రుణాలను రుణమాఫీ కోసం ప్రభుత్వం 7 వేల కోట్లను రైతుల అకౌంట్లో జమ చేసిందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి స్వీట్లు పంచుతూ బాణాసంచా కాల్చి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు,రాబోయే రోజుల్లో రైతు ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. దేశ,రాష్ట్ర చరిత్రలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏకకాలంలో 31 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నామని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒకేసారి రుణమాఫీ జరుగుతుంది అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతులకు కన్నీళ్లు మిగిల్చగా రుణమాఫీ పేరుతో కాలయాపన చేసి పూర్తిగా రుణమాఫీ చేయకుండా బ్యాంకుల చుట్టూ తిప్పించుకున్నారని కానీ రేవంత్ రెడ్డి సర్కార్ రాగానే చెప్పిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారని,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఆగస్టు 15 లోపు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నమని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అందరికీ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన అవన్నింటినీ అధిగమించి 7 నెలల్లో రైతులకు ఇచ్చిన మాట తప్పవద్దనే ఉద్దేశం కొద్దీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఇటు రైతుల సంక్షేమాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ చూస్తుందని అన్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల ద్వారా ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని రుణమాఫీ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని వారు అన్నారు. లక్ష వరకు ఉన్న రుణాలను గురువారం రోజు సాయంత్రం వరకు వారి అకౌంట్లో డబ్బులను ప్రభుత్వం వేస్తుందని,రెండవ విడుతలో లక్ష 50 వేల ఉన్న వరకు రుణాలను ఈ నెలాఖరు వరకు మాఫీ చేస్తామని,పంద్రాగస్టు వరకు రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పారు. రుణమాఫీకి సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత బ్యాంకు వెళ్లి అక్కడ తమ యొక్క సమస్యను పరిష్కారం చేసుకొనటానికి నోడల్ ఆఫీసర్ ఉంటాడని అక్కడ తమ యొక్క సమస్యను తీర్చుకోవాలని సూచించారు. రుణమాఫీ విషయంలో రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన అందరికీ రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు. ప్రణవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,రైతులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందజేత



**–జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్..**

**జమ్మికుంట, జూలై 18( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపాన ఉన్న చిరు వ్యాపారస్తులకు చెందిన పలు దుకాణాలు సోమవారం అర్ధరాత్రి అగ్నికి ఆహుతయ్యాయి. విషయం తెలిసిన వెంటనే ప్రముఖ సామాజికవేత్త జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ ప్రముఖ రాజకీయ విశ్లేషకులు సబ్బని వెంకట్ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5000 రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. ప్రకటించిన ప్రకారం గురువారం ఉదయం హుజరాబాద్ కు వచ్చి బాధితులను స్వయంగా కలుసుకున్న వెంకట్ ఒక్కొక్కరికి 5వేల రూపాయల నగదు పరిహారాన్ని సహాయాన్ని అందించారు. ఆర్థికంగా ఆదుకున్న సబ్బని వెంకట్ కుఅగ్ని ప్రమాద ఘటనలో నష్టపోయిన బాధితులందరూ కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం 31 మంది బాధితులు ఉండగా... ఒక్కొక్కరికి 5000 చొప్పున లక్షా 55 వేల రూపాయలను వెంకట్ వ్యక్తిగతంగా అందించి పట్టణ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఇలాంటి అనుకోని సంఘటనలు జరిగి పేదలు రోడ్డున పడిన సందర్భాలు ఎదురైనప్పుడు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమవంతు ఆర్థిక సహాయం అందించి మానవతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం నష్టపోయిన బాధితులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించాలని,ఎప్పటి మాదిరిగా బాధితులు తమ వ్యాపారం కొనసాగించుకునేందుకు పునారావాస చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రైతుల కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం



**గంభీరావుపేట,జూలై 18(మన వార్త ప్రతినిధి జులై 18)** గంభీరావుపేట మండల కేంద్రములో గురువారం రోజున కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ మరియు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరి శెట్టి తిరుపతి , పర్శా హనమ%శీ%డ్లు, ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ నీ హర్శిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి రైతుల తరపున శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద పటాకులు కాల్చి ఘనంగా సంబరాలు జరిపారు అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతురుణమాఫీని,ప్రభుత్వంచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. వ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగా ఆగస్టు 9 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీ మూడు దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, అక్కపల్లి రాజ నర్సింహారెడ్డి, అజ్మీర భాస్కర్,మాజీ ఎంపీటీసీలు మెరుగు నాగభూషణం, పరిశరాములు, భూమరాజం, ఎల్లారెడ్డి, పాప గారి రాజు గౌడ్ నరసింహులు అక్కపల్లి బాలయ్య దేశెట్టి రాజశేఖర్, గౌరీ శంకర్ జంగం రాజు, ఏడబోయిన ప్రభాకర్, బంగ్లా రాజు గౌడ్, నుస్రత్ కోటలింగం, ఎర్రం నరసయ్య, గంధ్య దపు శంకర్, కొత్తపల్లి గోపాల్ రెడ్డి, మల్లయ్య, అంజ గౌడ్, గంగి స్వామి, సురేష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వ్యవసాయం దండగ కాదు పండగ...



**–ఇది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ విధానం**

**సదాశివపేట,జులై 18 ( మన వార్త )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా సంగారెడ్డి నియోజక వర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కి పాలాభిషేకం చేశారు సదాశివపేట మండలం లోని మద్దికుంట గ్రామంలో రైతు రుణమాఫీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టి ఎస్ ఐ ఐ సి చైర్మన్ తూర్పు. నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రైతులకు 2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం,ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించబోతున్నారు. దేశ చరిత్రలో ఒకేసారి 31 వేల కోట్ల రైతురుణమాఫీ చేసిన రికార్డు మన ప్రభుత్వం సొంతం కాబోతుంది. కావున ఇంత గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ముఖ్యంగా రైతులకు 2 లక్షల రుణమాఫీ మన ప్రభుత్వం చేస్తుంది. దేశ చరిత్రలోనే మొదటిసారి అన్నారు. దీన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు,జాతీయ స్థాయిలోనూ విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా త్వరలో జరగనున్న రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు మరియు పలు రాష్ట్రాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ అవకాశాలు మెరుగవుతాయి అన్నారు. అన్ని గ్రామ,మండల స్థాయిలలో రైతు రుణమాఫీపై సమావేశాలు సభలు నిర్వహించి ప్రభుత్వ గొప్పతనాన్ని వివరించాలన్నారు. అంతేకాకుండా ఇతర సంక్షేమ పథకాలు అన్నింటినీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడిల రామ్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం



**-రైతులను రుణ విముక్తి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం**

**గజ్వేల్ జూలై 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఏకకాల పంట రైతు రుణమాఫీ చారిత్రాత్మక పథకంగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో రైతులతో కలిసి పంట రుణమాఫీ సంబురాలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యపడుతుండగా, రైతులను రుణ విముక్తులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కాంగ్రెస్ సర్కార్ కట్టబడి పని చేస్తుండగా, జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పంట రుణమాఫీపై హామీ ఇవ్వగా, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి ఆ హామీ నిలబెట్టుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అ%శీ%క్షారెడ్డి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, సత్యనారాయణ గుప్త, పట్టణ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రదాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, సమీర్, మథిన్, సర్దార్ ఖాన్, గుంటూకు శ్రీనివాస్, రమేష్ గౌడ్, శివారెడ్డి, అస్గర్, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సంబరాలు



**శంకరపట్నం,జూలై 18(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని పలు రైతు వేదికలలో రైతులతో కలిసి కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికలకు ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ముందస్తుగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు రూ,,ఒక లక్ష లోపు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి.మండలంలోని తాడికల్,కేశవపట్నం, కాచాపూర్,కన్నాపూర్, మెట్పల్లి,మొలంగూర్ రైతు వేదికలలో రైతులతో కలిసి కాంగ్రెస్ కార్యకర్తలు పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కేశవపట్నం పెట్రోల్ పంప్ నుండి మండల కేంద్రంలోని రైతు వేదిక వరకు డీజే పాటలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.రైతు వేదికలో నిర్వహించిన ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడిన వీడియో కాన్ఫరెన్స్ ను తిలకించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్,కొత్తగట్టు దేవస్థాన చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి,మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు,కవ్వ పద్మ చింతిరెడ్డి పద్మ,హిసామొద్దీన్, వ్యవసాయ శాఖ ఏ,ఈ,వో,లు, జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శంకరపట్నం,జూలై 18( మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన నాంపెల్లి రాజయ్య(60) ఇటీవల అనారోగ్యంతో మరణించగా మొలంగూర్ అనుసంధాన గ్రామమైన గుడాటిపల్లికి చెందిన గ్రామస్తులు చెందాల రూపంలో వసూలు చేసి 10వేల నగదుతో పాటు 50 కేజీల బియ్యం గురువారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాంపెల్లి శంకరయ్య,కుంట రమణా రెడ్డి,గుర్రం కిషన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గుడ్స్ రైలు కింద పడి వ్యక్తి మృతి..



**జమ్మికుంట, జూలై 18( మన వార్త ప్రతినిధి):** కరీంనవర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికీ చెందిన గాజుల పరశు రాములు (43) కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుచు మనస్తాపం చెంది జమ్మికుంట రైల్వే స్టేషన్ కి కొంత దూరంలో గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జీ తిరుపతి తెలిపారు. మృతునికీ భార్య ఇద్దరు పిల్లలు వున్నట్లు, మృతుని భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వం

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగూరి సదయ్య**



**జమ్మికుంట, జులై 18( మన వార్త ప్రతినిధి )**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పై ఇచ్చిన మాట నెరవేర్చిన సందర్భంగా జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెూలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం లోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో కార్యకర్తలు నాయకులు తో కలిసి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతులకు స్వీట్లు తినిపించారు. టపాసులు పేలిచి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా రేవంత్ సర్కార్ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణలో గుర్తుండే రోజుగా నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ల పల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోయిని రాజ్ కుమార్, గైకోటి నాగరాజు , అంకుష్ దొగ్గల భాస్కర్, సాగర్ రావు , లింగారావు , శ్రీధర్, కొమురయ్య, శీను, రవి , సంపత్ రాజు , చంద్రయ్య, సత్యనారాయణ రావు, కొండల్, సంజీవరావు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతమ్ కు శుభాకాంక్షలు తెల్పిన పంగ ప్రణయ్..



**మేడిపల్లి, జులై 18, ( మన వార్త)**ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవిబాధ్యతలు చేపట్టిన నాగరిగారి ప్రీతమ్ ను కలిసి శుభాకాంక్షలు తెల్పిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ. ఈ సందర్భంగా పంగ ప్రణయ్ మాట్లాడుతూ పలు డిమాండ్లు కార్పొరేషన్ చైర్మన్ ముందు ఉంచారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లా పరిధిలో గతంలో పెండింగ్ లో ఉన్న కార్పొరేషన్ లోన్స్ ప్రక్రియ త్వరగ పూర్తిచేసి నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని గతంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఫైల్స్ క్లియర్ చేసి సబ్సిడీ డబ్బులు విడుదల అయ్యేలా కృషి చెయ్యాలని కోరారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి మాదిగ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జనాభా ప్రాతిపదికన మాదిగలకు 75 శాతం నిధులు కేటాయించడం నూతన రుణాల మంజూరు కోసం తక్షణమే నోటిఫికేషన్ ఇవ్వడం గత కొన్నేళ్లుగా తక్షణమే నిధులు విడుదల చేసి లబ్ధిదారులకు అందేలా చూడాలని కోరారు. గతంలో జనాభాకు తగిన స్థాయిలో రుణాలు అందకపోవడం వల్ల మాదిగలకు తీవ్ర న్యాయం జరిగిందని. తమరి హయాంలో మాదిగలకు న్యాయం చేయాలని వాటి పరిష్కారం కోసం మౌలిక సదుపాయాలను కల్పించడానికై ఎస్సీ సబ్ ప్లాన్ బడ్జెట్ ను విడుదల చేయాలని కోరుతూ తద్వారా రోడ్లు, డ్రైనేజీ, వాటర్ ట్యాంకు నిర్మాణాలతో పాటుగా ప్రతి మాదిగ వాడలో కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం చేపట్టాలని అలాగే నూతన రుణాలను మంజూరు చేయడం కోసం కూడా తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. చైర్మన్ మాట్లాడుతూ తప్ప కుండా మాదిగల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి పాటుపడుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బండారి సాయి , నవీన్ , కరుణాకర్ క్యాసగాళ్ళ ,గౌతమ్, ఉదయ్ కిరణ్ , సంపత్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉండాలనే రుణమాఫీ నిర్ణయం




**-ఎంపి సురేశ్ శెట్కర్ ...**

**జహీరాబాద్, జులై18 ( మన వార్త ప్రతినిధి):** ప్రజల అన్నదాత అయిన రైతు కు అండగా ఉండాలనే సదుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ నిర్ణయం తీసుకున్నదని జహీరాబాద్ ఎంపి సురేశ్ షెట్కర్, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజక వర్గం ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. హగ్గెల్లి రైతు వేదిక లో సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రాష్ట్రంలో తోంబై తోమ్మిది శాతం మంది రైతులకు రుణమాఫీ కానున్నదని అన్నారు. దేశానికి వేన్నుముక అయిన అన్నదాతను వేన్నుదన్నుగా ఉందేందుకు తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని అన్నారు. ఆగస్టు15 వ తేదీ లోపు రెండు లక్షల రూపాయలు రూపుమాఫీ చేయనున్నారనీ, నెల రోజుల ముందుగానే హామీని నిలబేట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని అన్నారు. రుణ మాఫీకి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం సహకరించక పోయినా, రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటా నిలబెట్టుకున్నదని అన్నారు. ఈ సందర్భంగా జహిరాబాద్ నియోజకవర్గ రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు రామలింగారెడ్డి, మక్సుద్, ఉగ్గేల్లి రాములు, జహీరాబాద్ పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్లు మురళి కృష్ణ గౌడ్, ఖాజామీయ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**– రైతు రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువు జూలై18(మన వార్త ప్రతినిధి):** దేశం లోనే మొట్టమొదటిసారిగా రైతుల సంక్షేమం కోసం ఒకే విడతలో 31 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రైతు రుణమాఫీ ప్రక్రియలో మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం జిన్నారం మండలం సొలక్ పల్లి గ్రామ పరిధిలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం రుణమాఫీ పొందిన రైతులకు మిఠాయిలు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీకి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 31 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.ఆగస్టు నెలాఖరులోపు రెండు లక్షల రూపాయల లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తోందని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ అంశాన్ని గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.మొదట విడతలో పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు క్లస్టర్ల పరిధిలోని 2843 మంది రైతులకు లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.రుణమాఫీ ప్రక్రియ అనంతరం తిరిగి రుణాలను అందించనున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు ఇంట సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం మధు, గాలి అనిల్ కుమార్, ప్రభాకర్, రవీందర్ గౌడ్, విజయ్ కుమార్, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్,వ్యవసాయ శాఖ అధికారులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ మేయర్ పై అవిశ్వాసనికి రంగం సిద్ధం...



**- కార్పొరేటర్ల తో అవిశ్వాసం కోసం కలెక్టర్ కు వినతిపత్రం.**

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్,పిర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి.**

**మేడిపల్లి, జూలై 18, (మన వార్త)** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చూసుకోగా ఇప్పుడు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వంతు అన్నట్లుగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై అవిశ్వాసం పెట్టేందుకు పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ లోని 19 మంది కార్పొరేటర్ల బృందం కార్పొరేషన్ మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ కు నోటీసులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డిలతో పాటు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం



**మేడిపల్లి జూలై 18, (మన వార్త )**అప్పుల ఊబిలో ఊరుకుపోయి పంట పెట్టుబడికి పెట్టుబడుల్లేక అవస్థలు పడుతున్న రైతాంగానికి సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసి రైతు బాంధవుడుగా నిల్చారని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ ఘట్కేసర్ మున్సిపాలిటీలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాల యాదవ్,మున్సిపాలిటీ చైర్మన్ పావని జంగయ్య యాదవ్,సింగల్ విండో చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్,ఘట్కేసర్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ కర్ర జంగమ్మ,అబ్బసాని యాదగిరి యాదవ్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మాజీ ప్రజా ప్రతినిధులు,